ఉపాధి కూలీలను ప్రోత్సహించాలి

జగిత్యాల: మాట్లాడుతున్న కలెక్టర్ సత్యప్రసాద్

- సమ్మర్ యాక్షన్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేయాలి
- కలెక్టర్ బీ సత్యప్రసాద్

జగిత్యాల, ఫిబ్రవరి 22: ఉపాధి హామీ పనులకు కూలీలు వచ్చేలా ప్రోత్సహించాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ఉపాధి హామీ పనుల పురోగతిపై శనివారం ఆయన జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఆయా మండలాల వారీగా ఉపాధి హామీ కూలీల పెంపు, సమ్మర్ యాక్షన్ ప్లాన్, ఇంటి పన్ను వసూలు, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ, సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో 50 మంది కూలీలు ఉపాధి పనులకు వచ్చేలా చూడాలన్నారు. ఈజీఎస్ పనులపై ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుంటూ వెళ్లాలని ఎంపీవోలను ఆదేశించారు. మార్చి 10వ తేదీ వరకు ఇంటి పన్ను వసూలు 100 శాతం పూర్తి చేయాలన్నారు. వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో చేతి పంపులు, విద్యుత్ మోటర్లు చెడిపోతే మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. నర్సరీల్లో మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అన్ని నర్సరీల్లో రికార్డులను పక్కాగా నమోదు చేయాలన్నారు. మొక్కలకు ఎండిపోకుండా రోజూ నీళ్లు పట్టాలని, ఉపాధి కూలీలకు కూడా తాగునీటి సదుపాయం కల్పించాలన్నారు. జిల్లాలో గడువు ముగిసిన ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేయాలని, పెండింగ్ ఉన్న 12 సెల్ టవర్ దరఖాస్తులను పరిశీలించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్డీవో రఘువరుణ్, డీపీవో మదన్‌మోహన్, మున్సిపల్ కమిషనర్ చిరంజీవి పాల్గొన్నారు.

నేడు గురుకులాల ప్రవేశ పరీక్ష

జగిత్యాల/మేడిపల్లి, ఫిబ్రవరి 22: సాంఘిక సంక్షేమ, మహాత్మా జ్యోతిబాపూలే, టీజీఆర్ గురుకులాలు, గిరిజన గురుకులాల్లో ఐదు నుంచి 9వ తరగతిలో ప్రవేశానికి ఆదివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా నోడల్ అధికారి వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాల (బాలురు), తాటిపల్లి గురుకుల పాఠశాల (బాలికలు), సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మెట్‌పల్లి (బాలికలు), జగిత్యాల (బాలికలు), కోరుట్ల (బాలురు), మేడిపల్లి (బాలురు), ప్రభుత్వ ఆదర్శ పాఠశాల కల్లూరు, మేడిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, మహాత్మా జ్యోతి బా పూలే బీసీ గురుకుల పాఠశాల వెల్గటూర్, స్తంభంపల్లి కేంద్రాల్లో పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఉదయం 10 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

'పది' పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ బీఎస్ లత

జగిత్యాల, ఫిబ్రవరి 22: జిల్లాలో పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయంలో జిల్లా విద్యాధికారి రాము ఆధ్వర్యంలో శనివారం పదో తరగతి పరీక్షల నిర్వహణపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బీఎస్ లత మాట్లాడుతూ, మూడు రోజుల ముందుగానే పరీక్ష నిర్వహణ అధికారులు పరీక్ష కేంద్రాలను సందర్శించి తాగునీరు, విద్యుత్ సౌకర్యం, సీసీ కెమెరాలు, ఇతర ఏర్పాట్లు చేయాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే ముందుగానే నివృత్తి చేసుకోవాలన్నారు. విద్యాశాఖ నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ, పదో తరగతి పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించడానికి జిల్లాలో 67 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటి నిర్వహణకు 67 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, 20 మంది వెహికల్ బాధ్యులు, 28 మంది కస్టోడియన్ అధికారులను నియమించినట్లు పేర్కొన్నారు. పదో తరగతి ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్లు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పోలింగ్‌కు పటిష్ట బందోబస్తు చేపట్టాలి

పోలీసు అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ అశోక్‌కుమార్

జగిత్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 22: ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ అశోక్‌కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు తీసుకోవాల్సిన భద్రతాపరమైన చర్యలపై డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలతో శనివారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాలపై ప్రతి పోలీసు అధికారికి సమగ్ర అవగాహన కలిగి ఉండాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎన్నికల్లో పోలీసుల పాత్ర కీలకమని, ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని 71 పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి ముగిసే వరకు అప్రమత్తతతో విధులు నిర్వహించాలన్నారు. పటిష్ట ఎస్కార్ట్స్‌తో బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూముకు తరలించాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. అడిషనల్ ఎస్పీ భీమ్‌రావు, డీఎస్పీలు రఘుచందర్, రాములు, ఎస్‌బీ ఇన్స్పెక్టర్ ఆరీఫ్ అలీఖాన్, సీఐలు రాంనర్సింహారెడ్డి, వేణుగోపాల్, కృష్ణారెడ్డి, నీలం రవి, నిరంజన్‌రెడ్డి, ఏఆర్ ఇన్స్పెక్టర్లు వేణు, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను విస్మరిస్తే చర్యలు

మాట్లాడుతున్న హరి అశోక్‌కుమార్

జగిత్యాల, ఫిబ్రవరి 22: కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం పొందిన వారు తల్లిదండ్రులను విస్మరిస్తే కారుణ్య నియామక పథకం నిబంధనల ప్రకారం సస్పెన్షన్ లేదా ఉద్యోగం నుంచి తొలగించబడుతారని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ హితవు పిలికారు. జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో గల కౌన్సెలింగ్ కేంద్రంలో శనివారం కథలాపూర్, జగిత్యాల మండలాలకు చెందిన ఇద్దరు కారుణ్య నియామక ఉద్యోగులు వారి తల్లిదండ్రులను పోషించకపోవడంతో వారి అభ్యర్థనపై సదరు ఉద్యోగులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. వారికి అనారోగ్య కారుణ్య నియామక పథకం నిబంధనలు, వయోవృద్ధుల చట్టంపై అవగాహన కల్పించారు. కౌన్సెలింగ్‌కు స్పందించిన సదరు ఉద్యోగులు స్టాంపు పేపర్‌పై తమ తల్లిదండ్రులను ఏలోటు లేకుండా చూసుకుంటామని ఒప్పంద పత్రం రాసిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కౌన్సెలింగ్ ప్రతినిధులు పబ్బా శివానందం, రాజ్‌మోహన్, వెల్ముల ప్రకాశ్ రావు, హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారులకు టోల్‌ఫ్రీ సేవలు

జగిత్యాల, ఫిబ్రవరి 22: వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తితే టోల్ ఫ్రీ నంబర్ 1912లో సంప్రదించాలని జగిత్యాల ఎస్ఈ సాలియా నాయక్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. సాంకేతికతను జోడించి సత్వర ఫిర్యాదుల పరిష్కారం చేస్తున్నామన్నారు. కార్పొరేట్ కార్యాలయంలో టోల్ ఫ్రీ నంబర్ 1912కు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామని, నిరంతరం ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. 1912కు వచ్చిన ఫిర్యాదులపై సమీక్షించి పరిష్కరిస్తారని తెలిపారు.

ప్రపంచ ఆలోచనా దినోత్సవం

జెండావిష్కరణలో పాల్గొన్న విద్యార్థులు

జగిత్యాల, ఫిబ్రవరి 22: జిల్లా కేంద్రంలోని జ్యోతి హైస్కూల్‌లో స్కౌట్స్, గైడ్స్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆలోచనా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ మధుసూదన్, స్కౌట్ మాస్టర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

రాయికల్, ఫిబ్రవరి 22: నర్సరీల్లో మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి మదన్‌మోహన్ సూచించారు. మండలంలోని భూపతిపూర్ గ్రామంలో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పల్లె ప్రకృతి వనం, నర్సరీని పరిశీలించారు. మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలో మురుగు కాలువను పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. అనంతరం రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కారోబార్లతో సమావేశం నిర్వహించారు. 100 శాతం పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపీవో సుష్మా, పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన

తడి, పొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ అధికారులు

మెట్‌పల్లి టౌన్, ఫిబ్రవరి 22: పట్టణంలోని ఆయా కాలనీవాసులకు, మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లకు శనివారం తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మోహన్ మాట్లాడుతూ, పురపాలక సంఘం ద్వారా అందిస్తున్న సేవలపై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు స్వచ్ఛ సర్వేక్షణ్ 2024 సర్వే ప్రారంభమైందన్నారు. ఇందులో ప్రజలు పారిశుధ్య పనులపై ఫీడ్ బ్యాక్ వారి సెల్ ఫోన్ నుంచి క్యూర్ కోడ్ ద్వారా తెలియజేయాలన్నారు. ఇన్‌చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్, టెక్నికల్ ఇంజినీర్ విష్ణు, ముజీబ్ పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలి

మాట్లాడుతున్న ఎంపీడీవో రమాదేవి

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 22: మహిళలు ఆరోగ్యం, పౌష్టికాహారంపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో రమాదేవి సూచించారు. పట్టణంలోని ఐకేపీ కార్యాలయంలో శనివారం వీవోఏలకు ఆరోగ్యం, పౌష్టికాహారంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో మహిళలకు ఆరోగ్యం, వారు తీసుకునే ఆహారం, అలవాట్లు, శుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఆకారంలో వివిధ కూరగాయలు, ఆహార పదార్థాలను ఏర్పాటు చేసి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళ్లెడ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత, ఏపీఎం గంగాధర్, ఏఎన్ఎంలు శైలజ, సీసీలు గంగారాం, శ్రీనివాస్, రవీందర్, మరియా, స్త్రీనిధి మేనేజర్ రాణి, వీవోఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 22: జగిత్యాల రూరల్ మండలం సోమన్‌పల్లిలోని 11 కేవీ విద్యుత్ ఫీడర్‌లో చెట్ల కొమ్మలు తొలగిస్తున్నందున ఆదివారం ఉదయం 8.30 మధ్యాహ్నం ఒంటి గంట వరకు సంగంపల్లి, సోమన్‌పల్లి, హబ్సీపూర్ గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పొలాస ఏఈ సురేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టిసారించాలి

నర్సరీలో మొక్కల వివరాలు తెలుసుకుంటున్న ఎంపీడీవో

సారంగాపూర్, ఫిబ్రవరి 22: నర్సరీల్లో మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టిసారించాలని ఎంపీడీవో చౌడారపు గంగాధర్ సూచించారు. మండలంలోని కోనాపూర్, పోచంపేట గ్రామాల్లో వన నర్సరీలను శనివారం ఆయన పరిశీలించారు. మొక్కల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కార్యదర్శులు, ఫీల్ అసిస్టెంట్లకు సూచించారు. ఆయా గ్రామాల్లో డిమాండ్ మేరకు అవసరమైన మొక్కలను పెంచాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు నరేశ్, రవి, ఫీల్డ్ అసిస్టెంట్ గంగాధర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 22: జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన బొంతల జలేందర్ కాలేయ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ శనివారం జలేందర్‌ను పరామర్శించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఆర్థికంగా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు.

సరిపడా యూరియా సరఫరా చేయాలి

జగిత్యాల, ఫిబ్రవరి 22: సరిపడా యూరియా సరఫరా చేయాలని మోరపల్లి రైతులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి విన్నవించారు. మోరపల్లిలో శనివారం ఆయన పర్యటించారు. వరి పొట్ట దశలో ఉందని, యూరియా అందుబాటులో లేకపోవడంతో కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యవసాయ ప్రిన్సిపాల్ సెక్రటరీ రఘునందన్ రావుతో ఫోన్‌లో మాట్లాడారు. జిల్లాకు సరిపడా యూరియా పంపించాలని కోరగా, సానుకూలంగా స్పందించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 22: జగిత్యాల రూరల్ మండలం సోమన్‌పల్లిలోని 11 కేవీ విద్యుత్ ఫీడర్‌లో చెట్ల కొమ్మలు తొలగిస్తున్నందున ఆదివారం ఉదయం 8.30 మధ్యాహ్నం ఒంటి గంట వరకు సంగంపల్లి, సోమన్‌పల్లి, హబ్సీపూర్ గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పొలాస ఏఈ సురేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

సేవాలాల్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 22: సంత్‌శ్రీ సేవాలాల్‌ను గిరిజన యువత ఆదర్శంగా తీసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్ సూచించారు. మెట్‌పల్లి మండల పరిషత్ ఆవరణ కార్యాలయ ఆవరణలో శనివారం సేవాలాల్ మహరాజ్ జయంత్యుత్సవాలను నిర్వహించారు. బంజార మహిళలు, యువతులు సంప్రదాయ నృత్యాలు చేశారు. అలాగే, ప్రత్యేక బోగ్, బండార్ పూజా కార్యక్రమాలు చేపట్టారు. కోరుట్ల తహసీల్దార్ కిషన్, ఎంపీడీవో మహేశ్వర్ రెడ్డి, ఎస్ఐ రాజునాయక్, జయంత్యుత్సవ కమిటీ చైర్మన్ జరుపుల రవినాయక్, గౌరవాధ్యక్షుడు రాయల్ నాయక్, టీజీయూయూఎస్ జిల్లా అధ్యక్షుడు నునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి జరుపుల గోవింద్, ప్రభాకర్, భీంరాజ్, వసంత, రమేశ్, బిక్యానాయక్, సుధాకర్ నాయక్, అమృత్‌లాల్ పాల్గొన్నారు.

అలరించిన వీడ్కోలు హంగామా

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 22: ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు శనివారం వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం అన్నదాతల బారులు

వెల్గటూర్, ఫిబ్రవరి 22: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాంకు లారీ లోడ్ యూరియా రావడంతో రైతులు బారులు తీరారు. దొరకని వారు నిరాశతో వెళ్లారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

సారంగాపూర్, ఫిబ్రవరి 22: బీర్‌పూర్ మండలం కోమన్‌పల్లిలో ఐదు ట్రాక్టర్లలో ఇసుక అక్రమంగా తరలిస్తుండగా శనివారం ఆర్ఐ శ్రీనివాస్ పట్టుకొని పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ రవీందర్ తెలిపారు.

వాహన తనిఖీల్లో ఏఎస్ఐకి గాయాలు

దవాఖానలో చికిత్స పొందుతున్న ఏఎస్ఐ శంకరయ్య

జగిత్యాల, ఫిబ్రవరి 22: జిల్లా కేంద్రంలోని బండారి గార్డెన్ సమీపంలో రూరల్ పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. పెగడపల్లి మండలం సుద్దపెల్లి గ్రామానికి చెందిన బక్కయ్య, అంజయ్య ద్విచక్ర వాహనంపై జగిత్యాలకు వస్తున్నారు. వాహనాలు తనిఖీ చేస్తున్న ఏఎస్ఐ శంకరయ్యను ఢీకొట్టడంతో కాలు, తలకు తీవ్రగాయాలయ్యాయి. జిల్లా కేంద్రంలోని ఏరియా దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

క్రీడా సాంస్కృతిక దినోత్సవం


విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తున్న మలబార్ గోల్డ్ సంస్థ ప్రతినిధులు

సారంగాపూర్, ఫిబ్రవరి 22: బీర్‌పూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం క్రీడా సాంస్కృతిక దినోత్సవం నిర్వహించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బీర్‌పూర్‌కు చెందిన చీర్నెని శ్రీనివాస్ తండ్రి నారాయణ జ్ఞాపకార్థం బహుమతులు ప్రదానం చేశారు. అలాగే, మలబార్ గోల్డ్ సంస్థ ఆధ్వర్యంలో 28 మంది విద్యార్థులకు రూ. 2.44 లక్షల విలువైన ఉపకార వేతనాలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, ధర్మపురి కళాశాల ప్రిన్సిపాల్ శైలజ, మలబార్ సంస్థ ప్రతినిధులు సంజయ్, విక్కీ, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

బాధిత కుటుంబానికి నగదు అందజేస్తున్న గ్రామస్తులు

సారంగాపూర్, ఫిబ్రవరి 22: బీర్‌పూర్ మండలం కొల్వాయి గ్రామానికి చెందిన సల్ల అంజన్న ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబానికి దాతల సహకారంతో రూ. లక్షా మూడు వేలు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

సారంగాపూర్, ఫిబ్రవరి 22: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. మండలంలోని పెంబట్ల గ్రామంలో శనివారం సైబర్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా తిరుపతి

కొడిమ్యాల, ఫిబ్రవరి 22: బహుజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామానికి చెందిన కన్నం తిరుపతిని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు జనగామ నర్సింగ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ, బహుజనుల హక్కుల కోసం పోరాటం చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు మ్యాక రమేశ్, గుండు రాజు, చిర్ర అజయ్, దంతుక వంశీ, తదితరులు పాల్గొన్నారు.

పసుపు చోరీ

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 22: మెట్‌పల్లి మండలం వేంపేట గ్రామానికి చెందిన ఏలేటి వినోద్ ఎకరం తోటలో పసుపు సాగు చేశాడు. పంట తవ్వకం పూర్తి చేయగా, 18 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. స్థానిక వేంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో ఇటీవల పసుపు ఉడికించి కొమ్ములను కల్లంలో ఆరబెట్టాడు. శుక్రవారం రాత్రి పది గంటల దాకా అక్కడే ఉన్న వినోద్ ఇంటికి వెళ్లి నిద్రించాడు. శనివారం ఉదయం కల్లం వద్దకు వచ్చిచూడగా, పసుపు చోరీకి గురైనట్లు గుర్తించాడు. సుమారు మూడు క్వింటాళ్ల పసుపు చోరీకి గురైందని, దీని విలువ రూ. 30 వేల వరకు ఉంటుందని రైతు తెలిపాడు. ఈ విషయమై మెట్‌పల్లి ఠాణాలో ఫిర్యాదు చేసినట్లు చెప్పాడు.

అంత్యక్రియలకు సాయం

మారుతీనగర్, ఫిబ్రవరి 22: మెట్‌పల్లి పట్టణంలోని శివాజీనగర్‌లో ఓ మహిళా శుక్రవారం ప్రమాదవశాత్తు మృతి చెందగా, శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. కాగా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కట్టెలు, ఇతర సామగ్రి అందజేశారు.

పోస్టర్ ఆవిష్కరణ

మల్లాపూర్, ఫిబ్రవరి 23: మండల కేంద్రంలోని కనక సోమేశ్వరస్వామి జాతర ఉత్సవాలు ఆదివారం నుంచి ఈనెల 28వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సంగ గంగరాజం తెలిపారు. జాతర ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం తహసీల్దార్ వీర్‌సింగ్, ఎస్ఐ రాజు, కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ ఇల్లెందుల తుక్కారం, సభ్యులు సుంకెట జీవన్‌రెడ్డి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, ముష్కరి రమేశ్, క్యాతం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

మెట్‌పల్లి మార్కెట్‌కు సెలవు

మెట్‌పల్లి, ఫిబ్రవరి 22: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో శనివారం పసుపు కాడి (కొమ్ము) క్వింటాల్‌కు గరిష్ఠ ధర రూ.11,111, కనిష్ఠ ధర రూ.5,009, పసుపు గోళ (మండ)కు గరిష్ఠ ధర రూ.9,511, కనిష్ఠ ధర రూ.6వేలు, పసుపు చూర క్వింటాల్‌కు గరిష్ఠ ధర రూ.8,251, కనిష్ఠ ధర రూ.5 వేలు పలికింది. మార్కెట్‌లో ఇప్పటి వరకు 7943 క్వింటాళ్ల పసుపు కొనుగోలు జరిగినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

పసుపు క్వింటాల్ @ రూ.11,111

మెట్‌పల్లి, ఫిబ్రవరి 22: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో శనివారం పసుపు కాడి (కొమ్ము) క్వింటాల్‌కు గరిష్ఠ ధర రూ.11,111, కనిష్ఠ ధర రూ.5,009, పసుపు గోళ (మండ)కు గరిష్ఠ ధర రూ.9,511, కనిష్ఠ ధర రూ.6వేలు, పసుపు చూర క్వింటాల్‌కు గరిష్ఠ ధర రూ.8,251, కనిష్ఠ ధర రూ.5 వేలు పలికింది. మార్కెట్‌లో ఇప్పటి వరకు 7943 క్వింటాళ్ల పసుపు కొనుగోలు జరిగినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

మౌలానా అబుల్ కలాంకు నివాళి

కోరుట్ల/మారుతీనగర్, ఫిబ్రవరి 22: కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్, మెట్‌పల్లి పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం అజాద్ వర్ధంతిని కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ నాయకులు జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావు, తిరుమ